RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 22 ఆదివారం సంపుటి : 28 సంచిక : 227


2లో

# 33 వ వార్డు లో ఇది మంచి ప్రభుత్వం

# బైక్ దొంగలు అరెస్టు

- డిఎస్పీ నాగరాజు



అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 21) : జిల్లా లోని పలు ప్రాంతాల్లో బైక్ చోరీలకు పాల్పడుతున్న నలుగురు యువకులను మార్కాపురం పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.దీనికి సంభందించిన వివరాలను పట్టణ పోలీసు స్టేషన్ లో డిఎస్పీ యు. నాగరాజు శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బైక్ దొంగలను పట్టుకోవడంలో కృషి చేసిన శిక్షణ ఎస్సై తో పాటు నలుగురు కానిస్టేబుళ్లకు డిఎస్పీ ఈ సందర్భంగా రివార్డులు అందజేశారు.విలేకరుల సమావేశం లో సీఐ సుబ్బారావు, ఎస్ఐ సైదు బాబు పాల్గొన్నారు.

# ఎస్టీ కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

- ఇన్చార్జి ఎరిక్షన్ కు వినతిపత్రం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 21): పట్టణంలోని ఎస్టీ కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఉప్పలపాటి యేసేబు ఆధ్వర్యంలో కాలనీ వాసులు టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకు వినతి పత్రం అందజేశారు. శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగాగూడూరి ఎరిక్షన్ బాబు ఎస్టీ కాలనీలో ఇంటింటికి తిరిగారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 2లో

# సముద్ర తీర ప్రాంత పరిశుభ్రత మన బాధ్యత




అగ్ని న్యూస్,ఒంగోలు(సెప్టెంబర్ 21) : సముద్ర తీరంలో పరిశుభ్రత మన బాధ్యత గా తీసుకోవాలి అని పలువురు ఆకాంక్షించారు. అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం, స్వచ్ఛ సాగర్ - సురక్షిత సాగర్ కార్యక్రమములో పట్టణం లోని ఏ కే వి కే డిగ్రీ కళాశాల విద్యార్థులు కొత్తపట్నం బీచ్ లో ఉన్న చెత్త, ప్లాస్టిక్, పర్యావరణ హానికరమైన ఇతర వ్యర్థాలను ఏరి వేయడము జరిగింది. ఈ సందర్భంగా ఏ కే వి కే కళాశాల పాలకమండలి సభ్యులు 2లో

# దరిమడుగు లో ఇది మంచి ప్రభుత్వం



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 21): మండలంలోని దరిమడుగు పంచాయతీలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కూటమి ప్రభుత్వం నాయకులు ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజుల రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇదిమంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ఊరు వాడ రాష్ట్రం మొత్తం జరుగుతుందని కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజులకే నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీ భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, పెన్షన్ ఒకే సారి వేయి రూపాయలు పెంచి మొదటి నెలలో 7 వేల రూపాయలు పెన్షన్ అందజేశారని 2లో

## 33 వ వార్డు లో ఇది మంచి ప్రభుత్వం

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 21) : పట్టణం లోని 33 వ వార్డులో కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఇది మంచిప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తండ్రి పెద్ద నారాయణరెడ్డి, సోదరుడు కందుల రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు, నేతలు షేక్ మౌలాలి, 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, మర్రి కొండలు, ఖాన్ తదితరులు పాల్గొన్నారు. కందుల రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వంద రోజుల కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అనంతరం సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.

## ఎస్టీ కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

**మొదటి పేజి తరువాయి**

కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సంధర్భంగా ఎరిక్షన్ బాబుతో కాలనీ వాసులు మాట్లాడుతూ ఎస్టీ కాలనీలో వివిధ వర్గాలకు చెందిన 250 కుటుంబాల వారు నివసిస్తున్నామని తెలిపారు. మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. గత పది సంవత్సరాల నుంచి తమ కాలనీకి హిందూ శ్మశాన వాటిక సమీపంలో ఉన్న డీప్ బోరునుంచి పంచాయితీ వారు నీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు.అయితే వర్షం పడినప్పుడల్లా నాలుగైదు రోజులు పాటు నీరు కలుషితమైదుర్వాసన కొడుతూ వాడుకోవడానికి వీలు లేకుండా ఇబ్బంది పడుతున్నామన్నారు. ప్రత్యామ్నాయ నీటి మార్గం లేకపోవడంతో ఆ నీటినే వాడుకుంటూ గజ్జి, తామర తదితర చర్మ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పంచాయితీ కార్యాలయం వెనుక ఉన్న స్థలంలో డీప్ బోరును ఏర్పాటు చేసి ఎస్టీ కాలనీ వాసులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన ఎరిక్షన్ బాబు త్వరలోనే డీప్ బోరును ఏర్పాటు చేసి కాలనీ వాసుల నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జి యనుముల నాగేశ్వరరావు టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు,ఈవోఆర్డీ ఈదుల రాజశేఖర్ రెడ్డి, నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, చిట్టేల వెంగళరెడ్డి, మంత్రూ నాయక్, కాకర్ల కోటయ్య, చీదెళ్ల నాగేశ్వరరావు, మస్తాన్ వలి, చేదురి కిశోర్ తెలుగు యువత నాయకులు షేక్ వలి, తో పాటు ఎస్టీ కాలనీ వాసులు షేక్ ఖాసిం, వెంకట్రావు గౌడ్, ఖాసింపీరా, శ్రీను, మురళి, నాగూర్, జాని, బుజ్జమ్మ, షమీముల్లా, ఫాతిమా,హుస్సేన్ బీ, కాసింబి,తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర తీర ప్రాంత పరిశుభ్రత మన బాధ్యత

**మొదటి పేజి తరువాయి**

మక్కపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ భూ మండలము చుట్టూ కలిగి ఉన్న ముఖ్యమైన వనరుల్లో సముద్రం ఒకటి, కాలుష్యము నుండి కోట్లాది జల జీవరాశులను కాపాడుకునేందుకు దానిని శుభ్రంగా ఉంచడానికి మనమందరము కలిసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఏడుకొండలు, ప్రిన్సిపాల్ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దరిమడుగు లో ఇది మంచి ప్రభుత్వం

ఉద్యోగులకు ఒకటోతారీకు నే జీతాలు పడుతున్నాయని విజయవాడ వరద ముప్పుతో అల్లాడుతున్న ముంపు బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మాని వారిని రక్షించాలని ఇంటింటికి వెళ్లి ప్రజలకు అండగా నిలిచారన్నారు. పేద ప్రజల ఆకలి తీర్చాలి అనే లక్ష్యంతో ఐదు రూపాయలకే భోజనం అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో పోతులూరి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది కరీముల్లా, మహేష్, రాధాకృష్ణ సాయి, మహిళా పోలీస్ లక్ష్మి, డీలర్ గంగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, అశోక్ రెడ్డి, నాగార్జున, ఎర్రయ్య , జనసేన నాయకులు చిన్న కాశీం లు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికై యువత బిజెపి సభ్యత్వం తీసుకోవాలి



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 21): పట్టణంలోని స్థానిక దోర్నాల బస్టాండ్ నందు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు అధ్యక్షతన విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడిశెట్టి చిన్న వీరా రావు పర్యవేక్షణలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం యువతి యువకులు ముందుకు వచ్చి భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్దే కాకుండా బిజెపి దేశం కోసం దేశ భద్రత కోసం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. యువతి యువకులు సైతం భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకొని దేశం కోసం పాటు పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ టి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి ఎస్సీ సెల్ లింగాల నాగరాజు మండల కార్యదర్శి యోగి తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం




అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 21):మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ప్రతి పంచాయతీ లో పరిసరాలను శుభ్రం గా ఉంచుకోవాలని, చెత్తా చదారాలను డంపింగ్ యార్డ్ కు తరలించేందుకు పారిశుధ్య కార్మికులు రిక్షా బండ్లతో వీధిలో వస్తారని ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి కాలంగి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ, నెహ్రూ యువ కేంద్రం మండల కోఆర్డినేటర్ పిన్నెబోయిన వెంకటకాశయ్య, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# బాలినేని ని కలిసి మద్దతు తెలిపిన ఎమ్.ఎన్ రెడ్డి



## - ఎంత వరకైనా మీ వెంటే మేము

అగ్ని న్యూస్, మార్కాపురం(సెప్టెంబర్ 21): మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీ పార్టీ కి రాజీనామా చేసి త్వరలో జనసేన పార్టీలో చేరబోతున్న నేపథ్యంలో మాజీ డి ఆర్ యు సి మెంబర్ ఎమ్.ఎన్ రెడ్డి హైదరాబాదులోని అయన నివాసంలో శుక్రవారం రాత్రి మర్యాద పూర్వకంగా కలసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్.ఎన్ రెడ్డి బాలినేని తో మాట్లాడుతూ మీరు ఎక్కడ ఉన్నా ఏపార్టీ లో ఉన్నా మీ అడుగు జాడల్లో నడుస్తామని,మీ మాట మాకు దైవ వాక్కుతో సమానం అని తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన బాలినేని అందరం కలిసికట్టుగా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వం లో నడిచి పార్టీకి అధినేతకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువద్దామని తెలిపారు. అనంతరం ఎమ్. ఎన్ రెడ్డి బాలినేని ని శాలువా బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎమ్ ఎమ్ రెడ్డి,అన్వర్, క్రాంతి,సత్య,శ్రీనివాసరెడ్డి, కళ్ళు గురవయ్య,దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలు ప్రారంభం





అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 21): మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి అథ్లెటిక్స్ పోటీలను మండల కోఆర్డినేటర్ చల్లా నాయుడు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబు లు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లెపోగు వరాలు, ఎస్ యం సి చైర్మన్ రాజారామ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఖో ఖో, లాంగ్ జంప్, వాలీబాల్, చెస్, వంటి వాటిలో గెలుపొందిన విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో ఎన్నిక అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన డిఎస్పీ ని కలిసిన టిడిపి నేత శాసనాల




అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 21): నూతన డీఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన యు.నాగరాజు ను రాష్ట్ర టిడిపి పరిశీలకులు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మర్యాదా పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. డివిజన్లో నెలకొన్న పరిస్థితులపై కొద్ది సేపు చర్చించారు. మార్కాపురం పట్టణంలోని ట్రాఫిక్ పై దృష్టి సారించాలని శాసనాల,డియస్పీ కి విజ్ఞప్తి చేశారు.



# ప్రతి పౌరుడు మొక్కలు నాటాలి

అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 21):ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఈ నెల 17 నుండి వచ్చే నెల 2 తేదీ వరకు నిర్వహించనున్న సేవా కార్య క్రమాలలో భాగంగా (సేవా పక్వడ్) జాతీయ, రాష్ట్ర,జిల్లా పార్టీల పిలుపు మేరకు గిద్దలూరు మండలము ముండ్లపాడు గ్రామము లో ఉన్న గంజి వీరభద్రయ్య ఎయిడెడ్ జూనియర్ కాలేజీలో బిజెపి నాయకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశ్యం పర్యావరణ సమతుల్యం, గ్రీనరీ, కాలుష్య నివారణ, సకాలము లో వర్షాలు కురవాలని,తాగు సాగు నీటికి ఇబ్బంది లేకుండా ఉండడం కోసం ప్రతి పౌరుడు మొక్కలు నాటాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి,జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజ నేయులు,గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా ఓ బి సి మోర్చ ప్రధాన కార్యదర్శి బాదుల్ల ,యువ నాయకులు కె కృష్ణ పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## క్రీడలు,వ్యాయామంతో శారీరక దృఢత్వం, మానసికాభివృద్ధి సాధ్యం




### - యం ఈ ఓ లు ఆంజనేయులు, మల్లు నాయక్

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్21) :క్రీడలు,వ్యాయామంతో శారీరక దృఢత్వం, మానసికాభివృద్ధి సాధ్యమని యం ఈ ఓ లు ఆంజనేయులు, మల్లు నాయక్ లు తెలిపారు. శనివారం మండలంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించినట్లు ఎంఈఓ పి.ఆంజనేయులు తెలిపారు. జి హెచ్ ఎస్ వై.పాలెం నందు పి డి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యం ఈ ఓ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా యం ఈ ఓ ఆంజనేయులు మాట్లాడుతూ క్రీడలు,వ్యాయామం శారీరక దృఢత్వానికే గాక మానసిక పరిపక్వత , మానసికాభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు పాఠశాల వయస్సులో ఆటలు ఆడేవారికి అనారోగ్యం దరిచేరదనీ , ఇమ్యూనిటీ శక్తి కూడా పెరుగుతుందనీ అన్నారు. క్రీడలు కేవలం పతకాల కోసమే కాకుండా, ఆరోగ్యాన్ని పెంచుకోవటానికని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.చిన్న వయసు నుంచే విద్యార్థులకు క్రీడలు అలవాటు చేయటం ద్వారా వారికి క్రమశిక్షణతో పాటు నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయవచ్చన్నారు. శనివారం ఎంపికైన విద్యార్థులు నియోజక వర్గ స్థాయి పోటీలో పాల్గొనుటకు అర్హులనీ తెలిపారు.యం ఈ ఓ 2 మల్లు నాయక్ మాట్లాడుతూ మన పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు వున్నారని, క్రీడలకు కేటాయించిన సమయాలలో తప్పక విద్యార్థులందరూ ఆటలు ఆడేలా చూడాలని కోరారు.క్రీడలలో భాగంగా యోగా , ధ్యానం మానసిక పరిపక్వతకు దోహదం చేస్తాయని ప్రతీ విద్యార్థి రోజులో కొంత సమయం క్రీడా ప్రాంగనంలో గడపాలని తెలిపారు.హెచ్ యం రమాదేవి విద్యార్థులకు క్రీడల యొక్క ఉపయోగాలు తెలియచేసి, ప్రతీ పాఠశాలలో కూడా చిన్న పిల్లలని పక్కన పెట్టకుండా రోజులో కొంత సమయం క్రీడలకం కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో యం ఈ ఓ లతో పాటు ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, పీడీలు శ్రీనివాస్ , బ్రహ్మ నాయక్,మాథ్యూస్ , సుమలత,ఇతర ఉపాధ్యాయులు, సి ఆర్ యం టీ లు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధికి రూ.50 వేలు అందజేసిన జడ్పీటిసి

అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 21): జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు తర్లుపాడు మండల జడ్పీటిసి వెన్నా ఇందిరా హనుమారెడ్డి 50,000 రూపాయలు అందజేసి పాఠశాల అభివృద్ధికి సహకరించారు. అభివృద్ధి కి సహకరించిన వెన్నా దంపతులకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## చెత్తతో ఇబ్బందులు పడుతున్నాం..తొలగించరూ!




అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 21): పట్టణంలోని పీ ఆర్ కాలనీ లక్ష్మీనారాయణ స్వామి టెంపుల్ నుండి ఎడమ వైపు 4 వ లైన్ లో చెత్త పేరుకు పోయి అవస్థలు పడుతున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. దాదాపు 10 రోజుల నుండి ఈ ప్రాంతంలో చెత్త తీయట్లేదని, ప్రస్తుతం వైరల్ ఫీవర్ లతో ఈ సమయాల్లో ఇలా చెత్త తీయకపోతే ఈ ప్రాంతాల్లో డెంగ్యూ దోమలు వృద్ధి చెంది డెంగ్యూ భారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.ఈ ప్రాంతంలో కాలువలలో పూర్తిగా చెట్లు మొలిచి మురుగునీరు పోకుండా ఉన్నాయనీ కాలువల్లో నీరు బయటకు వెళ్లేలా చిల్ల చెట్లను తొలగించి శుభ్ర పరచాలని స్థానికులు కోరుకుంటున్నారు. కావున గిద్దలూరు కమీషనర్ వారు ఈ ప్రాంతాలను శుభ్రం చేయించి, బ్లీచింగ్ పిచికారీ చేయించి ఈ ప్రాంత స్థానికులు డెంగ్యూ బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజల విన్నపం.

## గిద్దలూరులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్21): టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో సాధించిన విజయాలపై ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణంలోని 11వ వార్డు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కోటగడ్డ సచివాలయ పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయం ఉద్యోగస్తులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు అందించారు. వంద రోజుల్లో ప్రభుత్వం ప్రజలకు చేసిన పనుల గురించి తెలియజేశారు. ప్రభుత్వ విజయాలను ప్రజలందరికీ సచివాలయ సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు టిడిపి నాయకులు, సచివాల సిబ్బంది మౌనిక ,విమల తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కల్తీ నెయ్యి సరఫరా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి




అగ్ని న్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్ 21) : తిరుమల తిరుపతి దేవస్థానం లోని లడ్డు ప్రసాదాల లో జంతువుల కొవ్వు కలిపి లడ్డూలు తయారుచేస్తున్న వైనం పై హిందూ సంఘాలు మండి పడుతున్నాయి. ఈ మేరకు హిందూ సంఘాల ప్రతినిధులు శనివారం తహాశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి యొక్క కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా పాలకులు ప్రవర్తించడం దారుణం అని అన్నారు. ఈ రకంగా లడ్డు ప్రసాదాలను తయారు చేసినటువంటి వ్యక్తుల మీద, నెయ్యి సప్లై చేసినటువంటి కంపెనీ మీద కఠిన చర్యలు తీసుకోని లడ్డు యొక్క నాణ్యతలో రాజీ పడకుండా, భక్తుల యొక్క మనోభావాలు దెబ్బతినకుండా చర్యలు చేపట్టవలనని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవాహ పంటా శివ మల్లారెడ్డి, విశ్వ హిందూ పరిషత్ నాయకులు బూజుమేకల రాజు, గౌడ్, బిజెపి నాయకులు పిడతల రమేష్ రెడ్డి, మారుతి ప్రసాద్, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

### బీజేపీ ఆధ్వర్యంలో...

తిరుమల లడ్డూ వ్యవహారం హిందూ మనోభావాలను తీవ్రంగా గాయపరిచింది అని బీజేపీ నాయకులు వ్యాఖ్యానించారు. ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా చూడాలని మండల రెవిన్యూ అధికారి కి వినతి పత్రము ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమం లో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,రమేష్, కె కృష్ణ పాల్గొనడం జరిగింది.

## గుండంచర్ల లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**- ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల సందర్భంగా ప్రత్యేక గ్రామసభ**

అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్ 21): మండలంలోని గుండంచర్ల గ్రామ పంచాయతీలో ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి ప్రభుత్వంలో చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాలు మేరకు గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్, గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు.సర్పంచ్, అధ్యక్షుడు, తెలుగు యువత నాయుడు మాట్లాడుతూ గుండంచర్ల గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా గ్రామంలో ఉండే రోడ్లకు అభివృద్ధి చేయడానికి పై అధికారులకు కార్యక్రమాలకు ప్రతిపాదనలు పంపామని త్వరలోనే రోడ్ల పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ప్రభుత్వం ద్వారా ఈ 100 రోజులలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఉద్యోగి ప్రజలకు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుండంచర్ల గ్రామ సర్పంచ్ ఇండ్ల రామకృష్ణా రెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతకుంట రాజేశ్వరరెడ్డి, తెలుగు యువత అధికార ప్రతినిధి నందిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పంచాయతి అన్ని శాఖల అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, తెలుగు దేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన ఎస్ జి ఎఫ్ క్రీడలు



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 21): ఎస్ జి ఎఫ్ మార్కాపురం మండలం స్థాయి క్రీడలు 19 నుండి 21 వ తేదీ వరకు జడ్.పి.హెచ్.ఎస్ గజ్జలకొండ పాఠశాలలో జరిగాయి.19, 20 వ తేదీ అథ్లెటిక్ ,చెస్, యోగ విభాగంలోనూ, 21తేదీన కబడ్డీ ,కోకో, వాలీబాల్, బ్యాడ్మింటన్ క్రీడలతో ముగిశాయని జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు దొడ్డ రామాంజనేయ రెడ్డి, మండల కో- ఆర్డినేటర్ బాబురావు తెలిపారు.



# పట్టుదలతో చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధ్యం

## - ఎన్ యం యం ఎస్ మెటీరియల్స్ ను పంపిణి చేసిన డాక్టర్ పిచ్చయ్య

అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 21): పట్టుదలతో చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలి కొండ పల్లిలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన వార్షిక వేతనం లో 20 శాతం డబ్బులను ఖర్చు చేస్తు పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. దీంట్లో భాగంగానే గిద్దలూరు నియోజకవర్గంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల-గిద్దలూరు, మండల ప్రాథమికోన్నత పాఠశాల- అంబవరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలురు)- బేస్తవారిపేట,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలికలు)- బేస్తవారిపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- ముండ్లపాడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- కృష్ణంశెట్టి పల్లె, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల -అనుముల వీడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- యడవల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొదిలి కొండ పల్లెలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష వ్రాయుటకు అవసరమైన స్టడీ మెటీరియల్స్ ను శనివారం నాడు అందజేశారు.ఈ సందర్భంగా దాత పిచ్చయ్య డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చు కోవాలన్నారు. వివిధ రకాల పోటీ పరీక్షలు వ్రాసి తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు.మెటీరియల్స్ ను తన సొంత నిధులతో చెల్లిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వి నారాయణ, గంటా ప్రసాద్, శివకుమార్, పోలయ్య వెంకటేశ్వర రెడ్డి, విల్సన్, రబియ, హుస్సేన్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేసిన డాక్టర్ మొర్రి.పిచ్చయ్యను అభినందించారు. పాఠశాల విద్యార్థులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.






# సైబర్ నేరస్థుల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**- జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

అగ్ని న్యూస్,ఒంగోలు (సెప్టెంబర్ 21): విదేశాల్లో నివసిస్తున్న మీ వాళ్ళు కేసుల్లో ఇరుక్కున్నారని చెప్పి మీకు ఫోన్ చేసి, వారిని కేసు నుండి విడిపించే నెపంతో వారి కుటుంబ సభ్యుల నుండి పెద్ద మొత్తంలో కాజేస్తున్న సైబర్ నేరస్థుల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు.విదేశాల్లో లేదా ఇతర రాష్ట్రాల్లో ఉంటున్న మీ వాళ్ళు, అక్కడ ఎదో ఒక నేరంలో ఇరుక్కున్నారని, వారిపై కేసు నమోదు అయ్యిందని మోసం చేసేలా సైబర్ నేరగాళ్లు మీకు ఫోన్ చేస్తారని అలాంటి వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ సూచించారు.విదేశాల్లో లేదా ఇతర రాష్ట్రాల్లో చదువుకుంటున్న లేదా ఉద్యోగం చేస్తున్న మీ వాళ్ళ వివరాలు అన్ని కరెక్ట్ గా చెబుతారు.వివిధ డిపార్టుమెంటు వాళ్ళు పంపినట్టు ఉండే ఫేక్ డాకుమెంట్స్ లేదా నోటీసులు మీకు పంపించి, పోలీస్ డిపార్టుమెంటు అధికారల్లాగా మీతో మాట్లాడుతూ, మిమల్ని నమ్మించే ప్రయత్నం చేస్తారనీ, మీ వాళ్ళు చాల పెద్ద కేసులో ఇరుక్కున్నారు, ఎప్పటికి బయటకి రారని బాగా భయపెట్టడం తరువాత మిమ్మల్ని వీడియో కాల్ లోకి తీసుకోని రకరకాల ప్రశ్నలు అడుగుతూ, మీ పిల్లలకి కాల్ చేయనివ్వకుండా చేస్తారు. వీడియో కాల్ కట్ చేస్తే , మీ వాళ్ళని ఆ నేరంలో నుండి బయటపడేలా చేయడానికి మా నుండి ఏటువంటి సహాయం ఉండదని బెదిరిస్తారు. చివరగా మీ వాళ్ళు ఆ కేసు నుండి నుండి బయటపడేలా చేస్తామని చెప్పి, పెద్ద మొత్తంలో డబ్బు ని దోచేస్తారన్నారు.అదే విధంగా మీ పేరు మీద ఫెడ్ ఎక్స్ కొరియర్ లేదా ఇండియా పోస్ట్ ఆఫీస్ నుండి పార్సెల్ వచ్చింది , దాంట్లో డ్రగ్స్ , ఫేక్ పాస్ పోర్ట్ లు ఉన్నాయి అని మిమ్మల్ని అరెస్ట్ చేస్తామని కాల్ చేసిన అటువంటివి నమ్మొద్దని జిల్లా ఎస్పీ తెలిపారు. మీకు ఇటువంటి కాల్స్ వస్తే , వెంటనే కాల్ కట్ చేసి మీ వాళ్ళకి ఫోన్ చేసి నిర్ధారించుకోవాలనీ, తరువాత మీ దగ్గరలోని పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో , మీ అకౌంట్ వివరాలు, ఓటీపీ లు , పాస్వర్డ్ లు ఎవ్వరికి ఇవ్వకుండా, వాళ్ళు అడిగిన డబ్బు ను పంపించడం చేయొద్దని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాల పట్ల అవగాహనతో ఉండి – మీరు సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలని ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రజలకు సూచించారు.

# పాఠశాలను వినూత్నంగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శ్రీనివాస్





**- అభినందించిన ఎఏంఓ రమేష్**

అగ్నిన్యూస్,తర్లుపాడు(సెప్టెంబర్21): మండలంలోని సీతానాగులవరం గ్రామంలో గల ప్రాధమిక పాఠశాలను జిల్లా ఎఏంఓ రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుచిచూశారు. మంచి రుచిగా భోజనం అందించిన వంట మనుషులను అభినందించారు. అంతే కాకుండా పాఠశాలను ఉద్యానవనంలో చెట్లతో, వంట కోసం ఏర్పాటు చేసిన ఆకుకూర చెట్లు, కూరగాయల చెట్లను చూసి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ని అభినందించారు. చుట్టూ ప్రహరీ గోడ లేకపోయిన ప్రధానోపాధ్యాయులు స్వతహాగ ముళ్ల కంచెను ఏర్పాటు చేసి మరీ మొక్కలను పెంచటం, విద్యార్థులకు నవోదయ ప్రత్యేక క్లాస్ లు తీసుకొని మరీ చెప్పటాన్ని ఎఏంఓ అభినందించారు. రికార్డులను స్కూల్ ఆవరణ ను పరిశీలించి చక్కటి వాతావరనం నడుమ పాఠశాలను ఉండేలా కష్టపడుతున్నా ప్రధానోపాధ్యాయులు మేడబలిమి శ్రీనివాస్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి పాల్గొన్నారు.










Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)